# మరో అవకాశం ఇవ్వండి

- నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతా
- గత హామీలన్నీ నెరవేర్చా
- డివిజన్‌లో 720 కి.మీ. రోడ్లు నిర్మించాం
- విద్య, వైద్యాన్ని మెరుగుపరిచా..
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది
- బీఆర్ఎస్ తరఫున నామినేషన్ దాఖలు



విలేకరుల సమావేశంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, నవంబర్ 8: మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నర్సంపేట నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం బీఆర్ఎస్ తరఫున సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. సీఎం కేసీఆర్ దీవెనలతో తాను ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో కుల, మత, వర్గ భేదం లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నానన్నారు. స్థానికంగా ఉంటూ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మరోసారి తనను ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలువక ముందు డివిజన్‌లోని గ్రామాల్లో అభివృద్ధి ఎలా ఉండేదో.. ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు గమనించాలని కోరారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నట్లు చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా తాను ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 360 కిలో మీటర్ల తారురోడ్లు, 360 కిలో మీటర్ల సీసీరోడ్లు పూర్తయినట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం మెరుగుపడిందని, మెడికల్ కళాశాలతోపాటు హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్‌ను మంజూరు చేయించినట్లు చెప్పారు. ఎన్నికల తర్వాత డివిజన్‌లోని 179 గ్రామాలకు ఇంటింటికీ పీఎన్‌జీ గ్యాస్‌ను తక్కువ ధరకే అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది హామీ ఇచ్చారు.

### ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజలను కోరారు. నర్సంపేటలోని 1, 2, 3, 13, 14, 15, 16, 22వ వార్డులో పెద్ది విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవన్నారు. నర్సంపేట పట్టణాన్ని సుమారు రూ. 50 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. సెంట్రల్ లైటింగ్, తారురోడ్లు, సీసీరోడ్లు పూర్తి చేశామన్నారు. డివైడర్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామన్నారు. వెయ్యి మందికి అనువుగా పట్టణంలో ఆడిటోరియం నిర్మించామన్నారు. అన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. నర్సంపేటలో 450 పడకల జిల్లా ఆస్పత్రి నిర్మాణంలో ఉందన్నారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో 120 రకాల పరీక్షలు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నల్లా మనోహర్‌రెడ్డి, రాయిడి రవీందర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు దేవోజు తిరుమల, జుర్రు రాజు, రుద్రమల్లీశ్వరి, నాగిశెట్టి పద్మ, గంప సునీత, పాషా, మినుముల రాజు తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి: తల్లి ఆశీర్వాదం తీసుకుంటున్న పెద్ది

### పెద్దికి తల్లి ఆశీర్వాదం

నల్లబెల్లి: నర్సంపేట బీఆర్ఎస్, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి నామినేషన్ వేసే ముందు మండలకేంద్రంలోని తన స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తన తల్లి అమృతమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. తన కుమారుడికి నియోజకవర్గ ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని, అలాగే భగవంతుడి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పాల్గొన్నారు.



బతుకమ్మలతో ఎమ్మెల్యే పెద్దికి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు



కొబ్బరికాయ కొడుతున్న పెద్ది



నర్సంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే


**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Narsampet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Yara @ Are Teja W/o Raju Resident of H.No. 2-144, Vill: Chapalabanda, Mdl: Duggondi, Dist: Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 4 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్-రిజిస్ట్రారు గారి పరిధిలో జిల్లా పరిషత్: వరంగల్, మండల పరిషత్: దుగ్గొండి, రెవెన్యూ గ్రామం: మందపల్లి, మందపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెం. 181/6/1/1/2లో ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 1210 చ.గ.లు సరియగు 1011.70 చ.మీ.లు సదరు ఆస్తియొక్క హద్దులు: ఉత్తరం: ఆరె శాంతి ప్రియ గారి వ్యవసాయ భూమి, దక్షిణం: ఆరె రాజు గారి వ్యవసాయ భూమి, తూర్పు: 50 ఫీట్ల రోడ్, పడమర: ఆరె రాజు గారి వ్యవసాయ భూమి.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Narsampet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Sheelam Nagaraju S/o Sriramulu Resident of # 3-4-119/3/15 B Janapriya Township, Mallapur, Kapra, Ranga Reddy by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 4 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్-రిజిస్ట్రారు గారి పరిధిలోని, జిల్లా పరిషత్, వరంగల్లు, మండల పరిషత్తు : నర్సంపేట, నగర పంచాయతీ: నర్సంపేట, రెవెన్యూ గ్రామం: సర్వాపురం, నర్సంపేట నగర పంచాయతీ పరిధిలో సర్వాపురం వార్డు నెం. 5లో ఇ.నెం. 5-80 & ఇ.నెం. 5-80/1 మింజుంలే ఆర్.సి.సి. కప్పుతోనున్న ఇల్లు & ఇంటికి సంబంధించిన ఖాళీస్థల విస్తీర్ణం: 242 చ.గ.లు = 202.40 చ.మీ.లు ప్లింత్ ఏరియా 650 చ.ఫీ. గల దానికి హద్దులు: ఉత్తరం: శీలం ఎల్లగౌడ్ గారి ఇల్లు & ఖాళీస్థలం, దక్షిణం: సంధి (దారి) ఆవల మండ వెంకటమ్మ గారి ఖాళీ స్థలం, తూర్పు: కట్కూరి సాయిలు గారి ఇల్లు & ఖాళీస్థలం, పడమర: నగర పంచాయతీ రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Warangal-II Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Pittala Sudhakar S/o Saraiah Resident of Pragathi Singaram Village GP of Shyampet Mandal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

House with open place bearing H.No. 2-73/B to an extent of 354.92 sq.yds or 296.76 Sq.mts situated at Pragathi Singaram village GP of Shayampet Mandal and Hanamkonda District within the limits of Grampanchayath Pragathi Singaram village and SRO Parkal is bounded by East: Plot of More Rajaiah, West: GP CC Road, North: Open place of Pittala Lakshmi, South: H.No. 2-73/B1.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117


## అంధుల జూడో విజేతలకు బండా ప్రకాశ్ అభినందనలు

హనుమకొండచౌరస్తా, నవంబర్ 8: ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో జరిగిన అంధుల జూడో పోటీల్లో జిల్లాలోని అంధ క్రీడాకారులు పాల్గొని 8 బంగారు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా వారిని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ బుధవారం అభినందించారు. పంజాబ్ రాష్ట్రం అమృతసర్‌లో 25 నుండి 30 వరకు జరుగనున్న జాతీయస్థాయి జూడో పోటీల్లో వీరు పాల్గొంటారని ఉమ్మడి వరంగల్ జిల్లా జూడో సెక్రటరీ, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ బి.కైలాస్‌యాదవ్ తెలిపారు.

### జేఎన్ఎస్‌లో బాక్సింగ్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 8: డిస్ట్రిక్ట్ బాక్సింగ్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్స్ పురుషుల బాక్సింగ్ ఎంపికలు బుధవారం జేఎన్ఎస్‌లోని బాక్సింగ్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. 60 మంది క్రీడాకారులు పాల్గొనగా, సీనియర్ బాక్సర్ డాక్టర్ సీహెచ్ సుభాష్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 13, 14న హైదరాబాద్ జిల్లాలో జరుగనున్న అంతరాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడ్ల సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను జిల్లా బాక్సింగ్ అధ్యక్షుడు బి.రవీందర్‌కుమార్ అభినందించారు.

### రేపు ఎల్బీ కాలేజీలో జాబ్ మేళా

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 8: ఈ నెల 10న ఎల్‌బీ కాలేజీలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. వరంగల్‌కు చెందిన జెన్‌ప్యాక్ట్ కంపెనీలో ప్రాసెస్ అసోసియేట్, అకౌంట్స్ పేయబుల్ విభాగాల్లో బీటెక్, బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీఏ, ఎంకాం, ఎంబీఏ కోర్సులు పూర్తిచేసిన వారు అర్హులన్నారు. ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు.

## ఐదో రోజు 22 నామినేషన్లు

### తూర్పులో 4, పశ్చిమ 6, నర్సంపేట 4, పరకాల 3, వర్ధన్నపేటలో 5 దాఖలు

వరంగల్/హనుమకొండ/నర్సంపేట/పరకాల/వర్ధన్నపేట, నవంబర్ 8: వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. ఇందులో భాగంగా బుధవారం రెండు జిల్లాలు కలిపి 22 నామినేషన్లు దాఖలయ్యాయి. వరంగల్ తూర్పు నియోజవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నన్నపునేని నరేందర్ నామినేషన్ దాఖలు చేశారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌తో కలిసి వచ్చిన ఆయన రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు రెండు సెట్ల నామినేషన్లు అందించారు. ఎంసీపీఐ(యూ) అభ్యర్థిగా సంచు జగదీశ్, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా ఉజ్జగిరి కమలాకర్, స్వతంత్ర అభ్యర్థిగా రంగరాజు రవీందర్ నామినేషన్లు వేశారు. అలాగే, పశ్చిమ నియోజకవర్గంలో అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా గట్ల యుగేంధర్, స్వతంత్ర అభ్యర్థులుగా గొల్లెన నరేందర్, సత్యప్రకాశ్ పూసల, బంక రాజు, గుర్రం శాంతమ్మ, సాయిని రవీందర్ నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎల్.రమేశ్ తెలిపారు. నర్సంపేటలో పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ తరఫున రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా ఇమ్మడి బాబు, మొగిలి ప్రతాప్‌రెడ్డి రెండో సెట్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి అందజేశారు. అంతేకాకుండా పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఆర్వో శ్రీనివాస్‌కు మండలంలోని వెల్లంపల్లికి చెందిన పెండెల కుమారస్వామి, చెన్నరావుపేట మండలం లింగగిరికి చెందిన బానోత్ అనిల్‌కుమార్, ధర్మసాగర్ మండలం దేవునూరుకు చెందిన యువరాజ్ సంగేకరి స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలు అందజేశారు. వర్ధన్నపేట రిటర్నింగ్ కార్యాలయంలో ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా కేఆర్.నాగరాజు, బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ తరఫున కొండేటి అజయ్‌కుమార్, ఎంసీపీఐ(యూ) అభ్యర్థిగా కొత్తపల్లి సావిత్రి, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా రొడ్డ మురళీకృష్ణ, యునైటెడ్ సెంటర్ కమ్యునిస్టు రివల్యూషనరీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా ఇల్లందుల శోభన్‌బాబు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడేకు అందజేశారు.


**IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MALKAJGIRI**

**I.A.No. 900 OF 2023**
**IN**
**O.S.No.420 OF 2021**

**Between:**
Nirghatam Raghu Rama Sastry ….Petitioner/Plaintiff
**AND**
M/s. Karthikeya Builders & Others ...Respondents/Defendants

To:
1) Sri. Musku Raju Kumar, S/o. Sri M Madhusudhan, (Proposed Respondent No.3) Aged about: 33 Years, Occ: Private Employee, R/o. H. No. 1-34, Thorur, Palakurthy Mandal, Warangal District- 506163.
2) Sri Musku Kiran Kumar, S/o. Sri M Madhusudhan, (Proposed Respondent No. 4) Aged about 26 years, Occ: Private Employee, R/o. H. No. 1-46, Thorur, Maplakurthy Mandal, Warangal District- 506163.

Please take notice that the Petitioner/Plaintiff has filed the above suit for Specific along with consequential Permanent Injunction of the suit schedule property against the Respondents/Defendants. The Hon'ble Court has directed to order service of Notice to Proposed Respondent No.3 & 4 and posted the above Petition on 23-11-2023 for your appearance. You are directed to appear in I.A.No. 900 of 2023 in O.S.No.420 of 2021, before this Hon'ble Court in persons or through an Advocate on 23-11-2023 at 10.30 am, failing which the matter will be heard and decided exparte.

**BY THE ORDER OF THE HON'BLE COURT**

**M/s. HARI HARA KUMAR**
**V. LAXMI NARSIMHA RAO**
Advocates
H.No.1-9-319/1/A,
Vidyanagar, Hyderabad-44

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ అయిన బానోతు సీతామహాలక్ష్మి, భర్త: శంకర్ నాయక్, నివాసము: ఇంటి నెం: 5-4-73, LIC ఆఫీస్ ప్రక్కన, కంకరబోడ్, మహబూబాబాద్ జిల్లా గారు, శాయంపేట్ గ్రామంలోని ఖాళీ స్థలం లో గల వీస్తీర్ణం 1123.00 చ|| గజములు, సర్వే నెం: 186 గల స్థలమును నా క్లయింట్ బానోతు సోమల నాయక్, తండ్రి: కెవ్లా నాయక్ గారి నుండి రిజిస్టర్డ్ రిలిజ్ డిడ్ దస్తావేజు నెం. 3926/2010, తేది: 20-05-2010 ద్వారా రిలిజ్ పొందినారు. సదరు ఆస్తి యొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నెం. 2510/2000, తేది: 27-05-2000 గలది జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వరంగల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నందు రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు వరంగల్ నుండి మహబూబాబాద్ కి బైక్ మీద వెలుతుండగా ఈ ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు పొయినది.

కావున నా క్లాయింట్ యొక్క సదరు పై తెలిపిన లింక్ విక్రయ దస్తావేజు నెం. 2510/ 2000, తేది: 27-05-2000 ఎవరికైన దొరికినచో తక్షణమే ఈ దిగువ అడ్రస్కు అందజేయగలరు. మరియు నా క్లయింట్ ఆస్తిపై లేదా పైన పేర్కొన్న విక్రయ దస్తావేజు పై ఎవరికైనా అభ్యంతరం ఉంటే కాకుండా; మీరు మీ అభ్యంతరాలను సంబంధిత పత్రాలతో పాటు 3 రోజుల్లోగా సమర్పించ వచ్చు. సదరు దస్తావేజు ఎవరైనా ఏ విధముగానైన దుర్వినియోగ పరిచినచో నా క్లాయింట్ తీసుకొనపోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

తేది: 07-11-2023

ఇట్లు **అజ్మీరా కిరణ్ సింగ్** న్యాయవాది
ఇ.నెం.: 8-7-106, గోవిందరాజుల గుట్ట ఎదురుగా, గిర్మాజిపేట్, వరంగల్.

**sf | సుందరం హోమ్**

**నమోదిత కార్యాలయం:** నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
**కార్పొరేట్ కార్యాలయం:** సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
**శాఖ కార్యాలయం:** 1వ అంతస్తు, ''కందకట్ల గేట్‌వే'', KUC "X" రోడ్, నయీమ్ నగర్, హన్మకొండ, వరంగల్ - 506 009. ఫోన్: 0870-244 1244.

**స్వాధీనతా ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని అనుబంధం-IV మరియు రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది**

**సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత: శ్రీ కిషోర్ తెల్లా, సహ-రుణగ్రహీత: శ్రీమతి సుగుణ తెల్లా**లకు సెక్షన్ 13(2) క్రింద **20-08-2023 తేదీగల డిమాండ్ నోటీసు**ను జారీచేసి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా **లోన్ అకౌంట్ నెంబర్: WGL20160044** క్రింద చెల్లించాల్సిన మరియు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 11,68,967/- (పదకొండు లక్షల అరవై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు +భవిష్యత్ వడ్డీ + చట్టబద్ధ వ్యయాలు+న్యాయపర ఖర్చులు+అనుషంగిక చార్జీలు కలిపి సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా వారిని కోరడం జరిగింది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పైన తెలిపిన విధంగా మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **07-11-2023**న స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీత, సహ-రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **07-11-2023** నాటికి **రూ. 12,24,668/- (పన్నెండు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు సాలీనా 24% వంతున దానిపై వడ్డీ+చట్టబద్ధ వ్యయాలు+ న్యాయపర ఖర్చులు+అనుషంగిక చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత, సహ-రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

**ఆస్తి షెడ్యూల్ :** రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, వరంగల్ (అర్బన్) పరిధిలో వరంగల్ సిటీ మరియు జిల్లా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క ఎక్స్‌టెండెడ్ లిమిట్స్ పరిధిలో వరంగల్ జిల్లా, హనుమకొండ మండలం, వడ్డేపల్లి రెవెన్యూ గ్రామం, సర్వే నం. 334లో ఖాళీ ప్లాట్. ఖాళీ ప్లాట్ మొత్తం ఏరియా విస్తీర్ణం 107.00 చ.గజాలు (లేదా) 89.46 చ.మీటర్లు. ఇం.నం. 2-8-571 దగ్గర మరియు సదరు ప్లాట్‌లో ఏవిధమైన కట్టడం లేదా ఇల్లు లేదు. **సరిహద్దులు:** ఉత్తరం: 30'-0'' రోడ్, దక్షిణం: జి.దేవేందర్ రెడ్డి ప్లాట్, తూర్పు: రాజమౌళి ప్లాట్, పడమర: 60'-0' వెడల్పు రోడ్. ఇది టైటిల్ డీడ్ నెం. 5701/2015లో మరింత పూర్తిగా మరియు ప్రత్యేకంగా వివరించబడినది.

**అధీకృత అధికారి,**
**తేది: 07-11-2023** **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున.**